**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 21 ఫిబ్రవరి, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : మహిళలపట్ల అసభ్యకరంగా మాట్లాడిన రామ్‌గోపాల్ వర్మపై కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని కోరుతూ....**

ఒక టివి ఛానల్ ఇంటర్వ్యూ సందర్భంగా సినిమా దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ విశాఖపట్టణానికి చెందిన అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) విశాఖపట్నం సహాయ కార్యదర్శి పి.మణి, హైదరాబాదుకు చెందిన సామాజిక కార్యకర్త పి.దేవి గార్లపై అసభ్యకర వాఖ్యలు చేశారు. యావత్ మహిళా లోకాన్ని కించపరిచేలా నీచమైన పదాలను ఉపయోగించారు. రామ్‌గోపాల్ వర్మ వాఖ్యలు మహిళల హక్కులు, గౌరవాన్ని భంగపర్చే విధంగా ఉన్నాయి. బహిరంగంగానే ఇటువంటి వాఖ్యలు చేసిన రామ్‌గోపాల్ వర్మపై పోలీసులు చర్యలు తీసుకోలేదు. పైగా విశాఖపట్నంకు చెందిన పి.మణి జనవరి 20న వ్రాతపూర్వకంగా సిటీ పోలీసు కమీషనర్‌కు, డి.జి.పి.కి ఫిర్యాదు చేసినా ఇంత వరకూ కేసు నమోదు చేయలేదు. తక్షణం మీరు జోక్యం చేసుకొని రామ్‌గోపాల్ వర్మపై కేసు నమోదు చేసి అరెస్టు చేయుటకు తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి